క్లుప్తంగా

ఆకట్టుకున్న సందెపురాళ్ల పోటీలు



ఊట్కూర్: మండలంలోని మల్లెపల్లిలో శ్రీ మల్లయ్య జాతర సందర్భంగా నిర్వహించిన సందెపురాళ్ల పోటీలు ఆకట్టుకున్నాయి. వివిధ మండలాల నుంచి వచ్చిన యువకులు సందెపురాళ్ల పోటీల్లో పాల్గొన్నారు. కృష్ణా మండలం గుడెబల్లూరు గ్రామానికి చెందిన యువకులు సూరి 111కిలోల సందెపురాయిని ఎత్తి మొదటి బహుమతి, నాగేష్ 105కిలోల రాయిని ఎత్తి ద్వితీయ బహుమతిని గెలుపొందారు. కార్యక్రమంలో నాయకులు కతలప్ప, రాములు, వెంకటయ్య, బాలప్ప, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



దామరగిద్ద: మండలానికి చెందిన గ్యాంగ్ హన్మంతు తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్య వేదిక కార్యనిర్వహణ అధ్యక్షుడిగా నియామకం కావడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకుడు పుట్టి అంజి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. సన్మానించిన వీరిలో ఏఈఓ శ్రావణ్‌కుమార్‌గౌడ్, నరేష్, అశోక్ ఉన్నారు.

శబరికి తరలిన స్వాములు

దారమగిద్ద: మండలంలోని గురుస్వాములు నగరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమలకు బయలు దేరి వెళ్లారు. అంతకుముందు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు భీమయ్యగౌడ్, వెంకటమ్మ, శ్రీధర్, వెంకటరమణ, నాగేందర్, గుండయ్య, మధు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత



మరికల్: యువజన వారోత్సవాల సందర్భంగా మండలంలోని యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు బీజేపీ నాయకులు రమేష్ బుధవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వీరన్న, వేణు, రామస్వామి, రాజేష్, రవి, రమేష్ పాల్గొన్నారు.

మకర జ్యోతి పూజలు

నారాయణపేట రూరల్: భక్తులకు మకర జ్యోతి రూపంలో దర్శనం ఇవ్వడంతో పట్టణంలోని యాద్గీర్ రోడ్ సమీపంలోని అయ్యప్ప ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహానికి మహా అభిషేకం నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో పసుపు, కుంకుమా, చందానభిషేకం నిర్వహించి మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు మహిళలు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.

మిత్రుడికి నగదు అందజేత



దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో భజరంగ్‌దళ్ టీం గెలుచుకున్న రూ. 11వేలు నగదును తన మిత్రుడికి అందజేసి స్నేహాన్ని చాటుకున్నారు. భజరంగ్‌ధళ్ ప్రచార కార్యదర్శిగా ఉన్న అశోక్ ఇటీవల తన తల్లిని కోల్పోగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున తాము గెలుచుకున్న బహుమతిని మిత్రుడికి అందజేసినట్లు తెలిపారు.

ఫ్లెక్సీ చింపివేతపై ఫిర్యాదు

మరికల్: మండలంలోని కన్మనూర్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కట్టిన ఫ్లెక్సీ మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడంతో బుధవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీ చింపివేసిన అనుమానితులపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కన్మనూర్‌కు వెళ్లి విచారణ చేపట్టారు. ఫిర్యాదు చేసిన వారిలో రాంచంద్రారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, రవి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మద్దూరు మండలం మీదిగేరిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



మరికల్ మండలం తీలేర్‌లో టిఫిన్ బాక్సులు అందజేస్తున్న యువకులు

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం



మక్తల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

సాక్షి, నెట్‌వర్క్: మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళ, బుధవారాల్లో జిల్లా వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు ఇంటి వాకిట్లలో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఎద్దులబండ్లతో ఊరేగింపు చేసి సంబురాలు చేసుకున్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించే విజేతలకు బహుమతులు అందించారు. చిన్నారులు పతంగులు ఎగురవేసి ఆనందంగా గడిపారు

- మక్తల్ మండలంలోని వల్లభాపురం పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యక్షేత్రాన్నిదర్శించుకొని పవిత్ర కష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.
- కోస్గి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన గాలిపటాల ఎగరవేత పోటీల్లో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరికంటే ఎక్కువ గాలిపటాలు వేసిన వారికి పార్టీ తరుపున బీజేపీ నాయకులు నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి నగదు బహుమతులు అందజేశారు.



నారాయణపేటలో సంక్రాంతి సంబరాల్లో ఉమ్మడి కుటుంబం



నారాయణపేటలో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్ఎస్‌కే సమాజ్ పెద్దలు



సింగార్‌బేస్‌లో బహుమతులు అందిస్తున్న డాక్టర్ గీతా, విశ్వనాథ్



పేటలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



కోస్గిలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న చిన్నారులు



ధన్వాడలో గాలిపటాలు ఎగుర వేస్తున్న మహిళలు



దామరగిద్దలో ముగ్గులు వేస్తున్న మహిళ



ఊట్కూర్‌లో..

విద్యార్థికి ఆర్థిక సాయం



ధన్వాడ: మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని సుష్మిత ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతుంది. ఫీజులు చెల్లించేందుకు ఆర్థిక స్తోమత లేదని తెలియడంతో బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బుధవారం విద్యార్థిని తండ్రి రామాంజనేయులుకు రూ. 10వేలు ఆర్థికసాయం అందజేశారు. నాయకులు కురుమూర్తి, చక్రి, నారాయణ, రవి, సుధాకర్, చరణ్‌దాస్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

నారాయణపేట రూరల్: విధి నిర్వహణలో ఉన్న ఓ మహిళా కండక్టర్ తన నిజాయితీ చాటుకుని అధికారుల ప్రశంసలు అందుకుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా రద్దీగా ఉన్న మహబూబ్‌నగర్ రూట్‌లో బస్సు సర్వీస్‌లో విధులు నిర్వర్తిస్తుండగా, బస్సులో ప్రయాణం చేస్తున్న ఓ వ్యక్తి తొందరపాటులో తన బ్యాగును బస్‌లో మర్చిపోయాడు. దీన్ని గుర్తించిన కండక్టర్ బ్యాగును భద్రపరిచి, సంబంధిత ప్రయాణికుడికి మరికల్ బస్టాండ్‌లో అందజేశారు. దీంతో ఆర్టీసీ ఆర్ఎం సంతోష్ కుమార్, డీఎం లావణ్య నిజాయితీ చాటుకున్న కండక్టర్ శ్రీదేవిని అభినందించారు.

విద్యార్థికి అభినందన



కొత్తపల్లి: మండలంలోని భూనీడు గ్రామానికి చెందిన పవన్ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో 2వ ర్యాంకు సాధించిన సందర్భంగా విద్యార్థికి పలువురు గ్రామస్తులు అభినందించారు. అనంతరం ప్రోత్సాహకంగా బొంబాయి వెంకట్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రూ. 2500 ఆర్థికసాయం అందజేశారు. గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ జాతర

మద్దూరు: మండలంలోని చెన్నారెడ్డిపల్లి శివారులో మైసమ్మ ఉత్సవాలు గ్రామస్తులు రెండురోజుల పాటు వైభవంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం అమ్మవారికి గ్రామం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక నైవేద్యం సమర్పించారు. అలాగే భక్తులు అమ్మవారికి భక్తులు కోళ్లు, మేకలను బలిఇచ్చి తమ మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాల్లోనే జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నాయకులు రఘుపతిరెడ్డి, హన్మిరెడ్డి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న మహిళలు

రాజేష్‌కు సన్మానం

నారాయణపేట: ఆర్టీఏ బోర్డు జిల్లా మెంబర్‌గా నియమితులైన పోషల్ రాజేష్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సంకలపురం మల్లేష్, ఓబ్లాపూర్ వెంకటేష్‌గౌడ్, నాయకులు జనార్దన్, పళ్ల రాజు తదితరులు ఉన్నారు.



రాజేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సంక్షేమ పథకాల అమలుపై సమావేశం



మాగనూర్ సమావేశంలో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ గరిమానరుల

మాగనూర్: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలుపై శిక్షణ కలెక్టర్ గరిమానరుల మండల అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా పథకాల అమలుకు తీసుకోవాల్సిన కార్యచరణ, ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలతోపాటు రైతు భరోసా సందర్భంగా చేపట్టాల్సిన సర్వే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీటీ సురేష్, ఆర్ఐ శ్రీశైలం, ఎంపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా పూర్తిచేయాలి

ఊట్కూర్: ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వేను పూర్తిచేయాలని ఎంపీడీఓ ధనుంజయగౌడ్ కోరారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 16నుంచి 20వరకు నాలుగు రోజులపాటు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్‌కార్డులకు అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పూర్తిచేయాలని సూచించారు. అనంతరం సర్వేపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవి, వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో మాట్లాడుతున్న తహసీల్దార్ దయాకర్‌రెడ్డి

కృష్ణా: ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల అమలుపై మండల అధికారులతో తహసీల్దార్ దయాకర్‌రెడ్డి బుధవారం స్థానిక రైతు వేదికలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాల సర్వేపై పంచాయతీ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామానికి చెందిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొండన్న అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అక్కడికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుంజనూర్ ఆంజనేయులు, మంజులయ్య, మహేష్‌కుమార్‌గౌడ్, బాలప్ప, గోవిందురాజ్, మహేందర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మక్తల్: మండలంలోని సంగంబండ ప్రభుత్వ పాఠశాలలో 1995–97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని పట్టణంలోని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు పాఠాలు నేర్పి ఉపాధ్యాయులకు సన్మానించారు. రవీందర్‌రెడ్డి, అశోక్, శ్రీధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గాంధీ, చంద్రశేఖర్, చెన్నకేశవరెడ్డి, సంజీవ్‌రెడ్డి, విజయలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీ మృతి



గొల్ల శివుడు(ఫైల్)

మరికల్: బతుకు దెరువు కోసం హైదరాబాద్ వెళ్లిన వ్యక్తిని కారు ఢీకొట్టడడంతో మృతి చెందిన సంఘటన మంగళవారం హైదర్‌గూడలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మరికల్‌కు చెందిన గొల్ల శివుడు(43) గతేడాది బతుకు దెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. కూలీ పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా హైదర్‌గూడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని జేబులో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా మరికల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు తెలపడంతో అక్కడికి వెళ్లి మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

ట్రాక్టర్ రివర్స్‌గేర్ పోటీలు

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో యువక మండలి ఆధ్వర్యంలో బుధవారం ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. రవీందర్‌రెడ్డి, అంజిరెడ్డి, కుర్మన్న, చెన్నయ్య, రాజు, శివకేశవులు, జగదీష్, భారత్ పాల్గొన్నారు.

యువత గ్రామీణస్థాయి క్రీడల్లో రాణించాలి



జాజాపూర్‌లో క్రీడా పోటీలను పరిశీలిస్తున్న కాంతుకుమార్



అప్పంపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లో సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న జేపీఎల్ క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. మన ఊరు– మన ఆటలు కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కాంతుకుమార్ పరిశీలించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో రవి, వెంకటేష్, లక్ష్మణ్, హరీష్, శివకుమార్ పాల్గొన్నారు.

దామరగిద్ద: విద్యార్థి దశలో క్రీడలు ఎంతో అవసరమని మాజీ ఎంపీటీసీ అంజిలప్ప అన్నారు. బుధవారం మండలంలోని కందెన్‌పల్లిలో స్థానిక యువకులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ మేరకు.. మొదటి బహుమతిని నవీన్‌కుమార్ టీం, రెండో బహుమతి నగేష్‌గౌడ్ టీం గెలుచుకున్నారు.

మరికల్: యువత గ్రామీణ స్థాయిల్లో నిర్వహించే క్రీడల్లో రాణించాలని అఖిల పక్షం నాయకులు హరీష్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, తిరుపతయ్య అన్నారు. మండలంలోని అప్పంపల్లిలో ప్రీమియర్ లీగ్ పోటీల్లో బుధవారం గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 5,116, రెండో బహుమతి రూ. 3,116తోపాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, అనంత్‌రెడ్డి, అనిల్, అశోక్‌రెడ్డి, తిరుపతయ్య, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం

కృష్ణా: మండల కేంద్రంలో శ్రీ క్షీరలింగేశ్వరస్వామి రథోత్సవాలు భక్తులు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం, మహామంగళ హారతి, బిల్వార్చన తదితర పూజ నిర్వహించారు. సాయంత్రం ఆలయ ధర్మకర్త ఎంకన్నగౌడ్ ప్రధాన ఆలయం నుంచి కలసంతో ఊరేగించి స్వామివారికి పూజ కార్యక్రమాలను చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మఠం పీఠాధిపతి బంతనల్ శ్రీ వృషభలింగేశ్వర మహాస్వామి, నేరడగం పీఠాధిపతి శ్రీ సిద్ధలింగమహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రథోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, నిర్వాహకులు వారిని పూలమాతో సన్మానించారు.

హోన్నలింగ మహాస్వామి రథోత్సవం

మండల పరిధిలోని గుడెబల్లూర్‌లో హోన్నలింగయ్య మహాస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం భక్తులు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన ధార్మిక సమావేశంలో నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వాములు భక్తి సందేశాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ మహాదేవమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, వెంకటేష్, సిద్రాంరెడ్డి, చిదానంద్, ఆంజనేయులు పాల్గొన్నారు.



రథోత్సవానికి హాజరైన భక్తులు